
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
3★★★
గురువారం 14 మార్చి 2024

కార్పొరేషన్‌ల ఏర్పాటుపై
కుల సంఘాల హర్షం 6

బకాయిలు చెల్లించకనే
వస్త్ర పరిశ్రమ కుదేలు

ఇఫ్తార్ | 6:24 గురువారం
సహర్ | 4:56 శుక్రవారం

వంద శాతం లక్ష్యం దిశగా..



(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

బల్దియాల్లో ఆస్తిపన్ను వసూలు ప్రక్రియ వేగ వంతం చేశారు. వందశాతం వసూల లక్ష్యంగా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్‌లు, ఇతర పన్నుల వసూళ్లకు మరో 17 రోజులు మాత్రమే మిగిలింది. ఈ ఆర్థిక సంవత్సరం 31వ తేదీలోగా వందశాతం పన్నుల వసూలు పూర్తి చేసి రాష్ట్రంలో మరోసారి ముందు వరుసలో నిలవడానికి జిల్లాలోని సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సిరిసిల్ల వేములవాడ మున్సిపాలిటీలు ఆస్తిపన్ను వసూళ్లలో ముందంజలో నిలవాడానికి మున్సిపల్ సిబ్బంది వార్డుల వారీగా లక్ష్యంతో ముందుకెళ్తున్నారు.

- ఆస్తి పన్ను వసూలు ప్రక్రియ వేగవంతం
- సిరిసిల్ల, వేములవాడ బల్దియాల్లో ప్రత్యేక దృష్టి
- సిరిసిల్ల టార్గెట్ రూ.5.61 కోట్లు
- మిగిలిన బకాయి రూ.79.86 లక్షలు
- వేములవాడ మున్సిపాలిటీ టార్గెట్ రూ.3.77 కోట్లు
- మిగిలిన బకాయి రూ.74.43 లక్షలు

● రెండు మున్సిపాలిటీల్లో..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధానంగా రెండు మున్సిపాలిటీలు ఉండగా సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ బకాయిలు మినహాయిస్తే ప్రైవేటు ఆస్తి పన్నులకు సంబంధించి రూ.5.61 కోట్ల లక్ష్యం ఉంది. ఇప్పటి వరకు 4.81 కోట్లు వసూలు చేశారు. సిరిసిల్ల పరిధిలో 22,971 గృహాలు ఉండగా ఇందులో కమర్షియల్ రెసిడెనియల్ 2777, కమర్షియల్ 2665, గృహాలు 17,529 ఉన్నాయి. మొత్తం 22,971 గృహాలకు సంబంధించి రూ.5.61 కోట్ల ఆస్తి పన్ను వసూలు కావాల్సిన లక్ష్యంగా ఉంది. ఇందులో రూ.9.43 లక్షలు పాత బకాయిలు ఉన్నాయి. పాత బకాయిలుపై రూ.2.15 లక్షల జరిమానా విధించారు. ఇప్పటి వరకు 20,117 ఇళ్ల నుంచి రూ.4.81 కోట్లు వసూలు చేశారు. ఇందులో పాత బకాయిలు రూ.4.31 లక్షలు, పెనాల్టీకి సంబంధించి రూ.27 వేలు వసూలు చేశారు. మార్చి 31 వరకు రూ.79.86 లక్షలు వసూలు చేయాల్సి ఉంది. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో 14,121 గృహాలు ఉండగా గృహాలు 10,950, కమర్షియల్ 2300, కమర్షియల్, గృహాలు కలిపి 871 ఉన్నాయి. వీటికి సంబంధించి రూ,3.77 కోట్లు వసూలు చేసే లక్ష్యంగా ఉంది. ఇందులో రూ,47.14 లక్షలు బకాయిలు ఉన్నాయి. ఇప్పటి వరకు రూ 3.03 కోట్లు వసూలు చేశారు. ఇంకా రూ,74.43 లక్షలు వసూలు చేయాల్సి ఉంది.

● ప్రభుత్వ బకాయిలే భారం

సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బకాయిలు భారంగా మారుతున్నాయి. రెండు మున్సిపాలిటీలకు సంబంధించి రూ.18.28 కోట్లు బకాయిలు ఉన్నాయి, సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 67 సంస్థలకు సంబంధించి రూ.3.69 కోట్లు రావాల్సి ఉండగా రూ.5.50 లక్షలు వసూలు చేశారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి 64 సంస్థలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వానికి మూడు సంస్థలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి రూ.3.69 కోట్లు, కేంద్రా ప్రభుత్వానికి సంబంధించి రూ.49.84 లక్షలు రావాల్సి ఉంది. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి 200 సంస్థలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి రూ.14.59 కోట్లు రావాల్సి ఉండగా రూ. 1.09 కోట్లు వచ్చాయి. రూ.13.49 కోట్ల బకాయిలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఒక సంస్థ ఉండగా రూ.8.68 లక్షల బకాయిలు రావాల్సి ఉంది. ప్రభుత్వ బకాయిలు స్థానిక సంస్థలకు భారంగానే మారాయి.

ప్రధాన మంత్రి సూరజ్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



కిట్‌లు అందజేస్తున్న అదనపు కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 13: ప్రధానమంత్రి సూరజ్ పోర్టల్ పథకాన్ని పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేశారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సూచించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం పారిశుధ్య కార్మికులతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడి పీఎం సూరజ్ పోర్టల్‌ను ప్రారంభించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ తన చాంబర్‌లో పలువురు పారిశుధ్య కార్మికులతోపాటు కార్మికులకు పీపీఈ వ్యక్తిగత సంరక్షణ కిట్‌లతోపాటు రూ.5 లక్షల విలువైన ఆరోగ్య బీమా పత్రాలను అందజేశారు. పలువురు లబ్ధిదారులకు బ్యాంక్ రుణాల పత్రాలను అందించారు. ఎస్సీ కార్పొరేషన్‌ఈడీ డాక్టర్ వినోద్‌కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లావణ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 13:ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లో రేణుకా ఎల్లమ్మ సిద్దోగం వేడుకల్లో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే సత్యంను సన్మానించారు. నాయకులు చక్రధర్‌రెడ్డి, నర్సయ్య, గౌస్, శ్రీనివాస్‌రెడ్డి, రాధాకృష్ణ, కృష్ణమూర్తి, పర్శరాంరెడ్డి, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్‌తో పోషకాహారంపై అవగాహన



ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలిస్తున్న డీఈవో

సిరిసిల్ల రూరల్, మార్చి 13: ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించడంతో పిల్లలకు పోషకాహారంలో ఉండే విలువలు తెలుస్తాయని జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని గోపాల్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో రమేష్‌కుమార్, ఎస్‌వో పద్మజ వంటకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారంలో ఉండే ప్రాధాన్యం తెలుసుకునే వీలు ఉంటుందన్నారు. జంక్‌ఫుడ్‌తో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. ఇంటిలో తయారు చేసిన వంటకాలతో పౌష్టికాహారం లభిస్తుందన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లకావత్ మోతీలాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని చంద్రకళ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

గంభీరావుపేట, మార్చి 13 : గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం 14వ విడత ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 1 ఏప్రిల్ 2022 నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన రూ.5 కోట్ల 19 లక్షల ఉపాధిహామీ పనులపై అధికారులు తనిఖీ చేపట్టారు. 12 నెలల ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ వివరాలు వెల్లడించారు. ఉపాధి కూలీల పని దినాలకు సంబంధించి టెక్నికల్‌గా ఏర్పడ్డ తేడాలు తదితర అంశాలపై డీఆర్‌పీలు నివేదించారు. దీనిపై రూ.8వేల జరిమానాతోపాటు రూ.14,399 రికవరీకి ఆదేశించారు. మొత్తంగా రూ.22,399 వరకు ఆడిట్‌లో తేడా జరిగినట్టు అధికారులు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, డీఆర్‌డీవో శేషాద్రి, డీపీవో రామారావు, ఎస్‌ఆర్‌పీ సాంబశివచారీ, అంబుడ్స్‌మెన్ పాపగారి రాకేష్, క్వాలిటీ అండ్ కంట్రోల్ నవీన్, ఎంపీడీవో రాజేందర్, ఏపీవో అరుణ, డీఆర్‌పీలు తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్/ చందుర్తి, మార్చి 13: ఆలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం కిష్టంపేటలో పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు చింతపంటి రామస్వామి, ముస్కు ముకుందరెడ్డి, అంబిరి నరేష్ పాల్గొన్నారు.

వేములవాడ పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం భూమి పూజ చేశారు. పట్టణంలో సుభాష్‌నగర్, అంబేద్కర్‌కాలనీలో ఇదర్శ అంబేద్కర్ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఆ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక భవనాలు చర్చ వేదికలుగా సమస్యలు పరిష్కరించుకోవడానికి వేదికలుగా ఆత్మగౌరవ ప్రతికలగా నిలుస్తాయన్నారు. పట్టణ పరిధిలో 33 కుల సంఘాలకు సామాజిక భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. తనను ఆహ్వానించినందుకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సంటి అంజిబాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ సిద్దోగం వేడుకల్లో భాగంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం రాత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను గౌడ సంఘం నాయకులు సన్మానించారు. నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్, గిరిధర్‌రెడ్డి, మహేందర్, బాబు, శ్రీనివాస్‌రెడ్డి, రఫీక్, రాజేందర్, రాజునాయక్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే



రైతుకు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, మార్చి 13: రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పంట నష్టపోయిన సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం వితలాపూర్ గ్రామరైతులకు బుధవారం దాచారం గ్రామంలో నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగనాయకసాగర్ నుంచి మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు రావాలంటే వితలాపూర్ గ్రామరైతుల భూములు ఉన్నాయన్నారు. రైతులు అందులో పంటలు వేసినందున ఇల్లంతకుంట రైతులకు మేలు జరుగాలని పంటను నష్టపోయారని తెలిపారు. రైతుల బాధలు అర్థం చేసుకొని సొంతంగా రూ.లక్ష అందించినట్లు చెప్పారు. సాగునీరు రావడంతో దాదాపు నాలుగు గ్రామాల రైతులకు మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమన్నారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య, నాయకులు దామోదర్‌రెడ్డి, నర్సింగం, కాథ మల్లేశం, ఎలుక స్వామి, జెట్టి మల్లేశం, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపాలి



క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 13: అధికారులు సమన్వయంతో పని చేయాలని, అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌తోపాటు డైరీలను అదనపు కలెక్టర్‌లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్‌తో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ వినోద్‌కుమార్, కోశాధికారి పీబీ శ్రీనివాసచారి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శి కొమురయ్య, ప్రచార కార్యదర్శి మోహన్‌రెడ్డి, సభ్యులు రాఘవేందర్, లక్ష్మీరాజం, మల్లికార్జున్‌రావు, డీపీవో వీరబుచ్చయ్య, డీపీఆర్వో వంగరి శ్రీధర్, మైనార్టీ శాఖ ఓఎస్‌డీ సర్వర్‌మియా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి శోభాయాత్ర





స్వామివారి శోభాయాత్ర, కళాకారుల నృత్యం

రుద్రంగి, మార్చి 16: రుద్రంగి మండల కేంద్రంలో నూతన అయ్యప్ప ఆలయం నిర్మాణం లో భాగంగా బుధవారం అయ్యప్ప స్వామి విగ్రహ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రాల రథంపై అయ్యప్ప స్వామిని ఊరేగింపు చేయగా, కేరళ వాయిద్యాల మధ్య అయ్యప్ప స్వామి విగ్రహాన్ని గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్రలు నిర్వహించారు ఈ నెల 16 వరకు అయ్యప్ప స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

చందుర్తి, మార్చి 13: గ్రామాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీపీ బైరగోని లావణ్యరమేష్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్‌లో పోచమ్మ గుడి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను, ఎల్లమ్మ అలయం వద్ద నిర్మించిన బాత్‌రూంలను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలు, పాఠశాలలు, ఆలయాల్లో నీటి సౌకర్యం, పారిశుధ్యానికి తమవంతు సహకారమందిస్తామన్నారు. వైస్ ఎంపీపీ మందార అబ్రహం, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వీడాలి

ఇల్లంతకుంట, మార్చి 13: విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని విడిచిపెట్టాలని ఎస్సై రాజు అన్నారు. మండలంలోని ఆదర్శపాఠశాలలో బుధవారం ఎఫ్‌బీఐ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలన్నారు. ఎఫ్‌బీఐ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, రాఘవేంద్ర ఆస్పత్రి వైద్యుడు శరత్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ మధూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రశేఖర్

సిరిసిల్ల క్రైం, మార్చి 13 : శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్యనగర్ (శిక్ వడాలో)బుధవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సరైన పత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు, ఆటో స్వాధీనం చేసుకున్నా మన్నారు. పట్టణాలు , గ్రామాలు, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులు వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా? అనేది తెలుస్తుందన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రఘుపతి, రూరల్ సీఐ సదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, మార్చి 13: సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తాత్కాలిక, కాంట్రాక్ట్ పద్ధతిన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వైద్య, విద్య సంచాలకుల ఆదేశాల మేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేశామని పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరాలనుకునే వారు కళాశాల వెబ్‌సైట్‌లో అప్లికేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఈనెల15లోగా ఒరిజినల్ సర్టిఫికెట్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తంగళ్లపల్లి, మార్చి 13 : తంగళ్లపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీతోపాటు పద్మనగర్‌లోని పోలింగ్ కేంద్రాలను డీపీవో వీర బుచ్చయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని సౌకర్యా లపై అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో ఆరీఫ్, సూపరిటెండెంట్ విజయేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

బస్వాపూర్‌లో మహిళా దినోత్సవం

తంగళ్లపల్లి, మార్చి 13: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ పుర్మాణి మంజుల లింగారెడ్డి కేక్ కట్ మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పుర్మాణి కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఎండీకి కొనసాగుతున్న నీటి విడుదల



ప్రాజెక్ట్ నుంచి దిగువకు వెళ్తున్న నీరు

బోయినపల్లి, మార్చి 13: ఎల్‌ఎండీ ఆయకట్టుకు నీరందించేందుకు మిడ్ మానేరు నుంచి నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్ట్ 10 గేట్లను 0.77 మీటర్ల పైకెత్తి 3500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మిడ్ మానేరు కుడి కాలువకు 550 క్యూసెక్కులు, ఎడమ కాలువకు పది క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 27.5 టీఎంసీలకు ప్రస్తుతం 11.26 టీఎంసీల మేర నీటి నిల్వ ఉంది.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
అంబిక 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీ సాయిపూజ 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.30,9.30

మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.55
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 1.30PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM
PVR ఇన్‌ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 4.05PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 1.15PM
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 10.20PM
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM

PVR ఎస్.ఎల్ నోమ - మల్లాపూర్ 10.20PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM
INOX నెక్లెస్ సత్య - కూకట్‌పల్లి 10.50PM
INOX ఆర్ఎస్ మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10PM
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM
Cinepolis సుధా - శాలిబండ 1.40PM
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05
ASIAN సత్యం - అమీర్‌పేట్ 10.25,1.15,7.15,10.20
ASIAN ఏషియన్ శ్రీ సాయి రామ్ - ఆర్.సి.పురం 10.50,1.35,4.30,7.35,10.30

సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నార్సింగి 10.45,4.30,7.30,10.35
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.50PM
ASIAN సినిమాస్ - బాలానగర్ 10.50PM
ASIAN సినిమాస్ - చందానగర్ 10.50PM
ASIAN జీపీఆర్ - మియాపూర్ 1.45PM

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
ఏషియన్ ముక్త A2 - కూకట్‌పల్లి 10.15,1.30
మూవీటైమ్ - అమీర్‌పేట్ 7.00PM
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్పైమాల్ - సనత్‌నగర్ 1.00PM
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీకృష్ణ కమల - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఆనంద్ - భూపాలపల్లి
కాకతీయ 70 - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మీ ఎ/సి - మహబూబాబాద్
బాలాజీ - మరిపెడ
వెంకటేశ్వర 70 - చేర్యాల
మోహన్ 70 - కేసముద్రం
సూర్య కమల - నెక్కొండ
మోహనరంగ - వరంగల్
లక్ష్మి 70 ఎ/సి - ఏటూరు
దుర్గ 70 ఎ/సి - లేకనూర్
ఖమ్మం
ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయభాస్కర్ - భద్రాచలం

సాయిబాలాజీ - సత్తుపల్లి
వీణారామ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
వెంకటరామ 70 - తల్లాడ
పద్మ 70ఎంఎం - మధిర
శివ 70 ఎ/సి - సారపాక
బాలాజీ - కల్లూరు
లక్ష్మీకళ 70 - అశ్వారావుపేట
కరీంనగర్
శివ - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
వెంకటేశ్వర 70 ఎంఎం - హుజూరాబాద్
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
సంగీత 70 - పెద్దపల్లి
ఉషాపూర్ణ - హుస్నాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

సాయికృష్ణ థియేటర్స్ - కుమారపూర్
చంద్ర 70 - దర్శపురి
శ్రీరామ్ సినిమాస్ - సుల్తానాబాద్
ఎస్.ఆర్ సినిమాస్ - మంథని
నిజామాబాద్
దేవి 70 - నిజామాబాద్
ప్రియా డీలక్స్ - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
పరమేశ్వర - బోధన్
శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర 70 - ఆర్మూర్
బృందావన్ - ఆర్మూర్
రామప్రసాద్ - నారాయణఖేడ్
మహబూబ్‌నగర్
విజయలక్ష్మి - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర 70 - గద్వాల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
మనోహర్ - నారాయణపేట్
సాయిరాం 70 - అచ్చంపేట

రామకృష్ణ 70 - షాద్‌నగర్
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
వనరంజని - ముక్తినూరు
భువనేశ్వరి 70 - నాగర్‌కర్నూల్
రాఘవేంద్ర 70 - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస 70 - కద్దల్
రమణ - నాగర్‌కర్నూల్
నల్గొండ
రాఘవ - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
ఈశ్వర్ మాల్ - సూర్యాపేట
వరంగల్ (cont.)
శివ - హుజూర్‌నగర్
విక్టరీ ఎ/సి - మిర్యాలగూడ
విష్ణురాం ఎ/సి - కోదాడ
సుజన ఎ/సి - చిట్యాల
రామకృష్ణ - నకిరేకల్
మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్
లక్ష్మి 70ఎంఎం - మోత్కూర్
లక్ష్మీదుర్గ - తిరుమలగిరి
వసుంధర - భువనగిరి
పద్మావతి - హుజూర్‌నగర్
వెంకటరామ - నేరేడుచర్ల
విజయలక్ష్మి - నాంపల్లి
వెంకటేశ్వర 70 - కోదాడ
అంబేద్కర్ 70 - ఆలేరు
వెంకటేశ్వర 70 - దేవరకొండ
ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
కమల ఎ/సి - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
మహేశ్వర - లక్సెట్టిపేట
కమల ఎ/సి - భైంసా
శ్రీనివాస - చెన్నూర్
వెంకటేశ్వర - మందమర్రి
విక్రమ్‌హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
సాయిదత్త - మెదక్
శ్రీనివాస - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
మహాలక్ష్మి - జహీరాబాద్
శ్రీనివాస - జహీరాబాద్
తిరుమల ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీరామా ఎ/సి - తాండూరు
శారద ఎ/సి - పరిగి
మణికంఠ - చేవెళ్ల
రాయచూర్
పద్మనాభ - రాయచూర్
శరణబసవేశ్వర - సింధనూర్
లక్ష్మి 70ఎంఎం - దేవదుర్గ
చంద్రహాస్ 70 - గంగావతి
స్వామి మూవీస్ - సిరుగుప్ప

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am | ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm | జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
పివిఆర్ - మూసారాంబాగ్ 5.45pm | నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.10am

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో
SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
PVR ఎస్ఎల్ నోమ - మల్లాపూర్ 1.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20am
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ/ప్రజాపతి 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40
తాక్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm
రేపటి నుండి
ఈశ్వర్ - అత్తాపూర్
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
BR హైటెక్ 70 - మాదాపూర్
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
శ్రీమయూరి 70ఎంఎం - వనస్థలిపురం
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి
మహేశ్వరి - మహేశ్వరం
ముకుంద్ - మేడ్చల్
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM | తాక్కూరి - ఇసిఐఎల్ 2.00PM
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 1.25pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.40pm
PVR ఇన్‌ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 4.10pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.35pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.00pm
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 4.10pm
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 4.30pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm
PVR ఎస్ఎల్ నోమ - మల్లాపూర్ 4.50pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.50pm
INOX ఆర్ఎస్ మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm
Cinepolis సుధా - శాలిబండ 8.05pm
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.25pm
ఏషియన్ శ్రీ సాయిరామ్ - ఆర్.సి.పురం 11.10pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 11.00am
ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నార్సింగి 7.20pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
ఏషియన్ సినిమాస్ - బాలానగర్ 4.30pm
ఏషియన్ సినిమాస్ - చందానగర్ 4.20pm
జీపీఆర్ - మియాపూర్ 10.50pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
ఏషియన్ ముక్త A2 - కూకట్‌పల్లి 10.45,4.45
మూవీటైమ్ - అమీర్‌పేట్ 2.00,7.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,6.00
స్పైమాల్ - సనత్‌నగర్ 7.30pm
టివోలి - సికింద్రాబాద్ 11.00am
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
మల్టీప్లెక్స్ - చందానగర్ 4.25pm

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30 | ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.30 | అలంకార్ (ప్రసాద్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15 | ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00 | SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP


రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాక్కూరి - ఇసిఐఎల్ 11.00AM

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30AM | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సఫీల్‌గూడ 11.00,2.00,6.00,9.00
తాక్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎస్ఎల్ నోమ - మల్లాపూర్ 4.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ శ్రీ సాయిరామ్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 1.25pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

NAVODAYA PICTURES 9505093322, 9848028739

వినోద్ కబ్జాలపై కేసీఆర్ మాట్లాడరేం?

- బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలు
- ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు..

బీఆర్ఎస్ గతే పడుతుంది: బండి సంజయ్



కరీంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్వాహా చేసిన రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూములపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూ కబ్జాల బాగోతం ఇటీవల వెలుగులోకి రావడం.. ఫలితంగా ఆరుగురు కార్పొరేటర్లు జైలుకు వెళ్లడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆరే పెద్ద అవినీతి పరుడని.. కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహారా కుంభకోణాల్లో ఉన్నారని సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ అవినీతి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలియడంతో రాజీనామా చేయాలని కోరింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అప్పుడు రాజీనామా చేసిన కేసీఆర్.. తెలంగాణ కోసమే చేశానని డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చినా.. అందుకు బాధ్యుడైన కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే పడుతుందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా: కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: ఇటీవల జరిగిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు వ్యవహారంతోనే తాను పార్టీని వీడుతున్నట్టు బీఆర్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ ఉండగా, ఎంపీ ఎన్నికల కోసం నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని అన్నారు. సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా పొత్తు వ్యవహారంతోనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. గురువారం కాగజ్‌నగర్‌లో జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు. 2023 ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున కోనప్ప, బీజేపీ నుంచి డాక్టర్ హరీష్‌బాబు, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కోనప్ప మూడువేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ హరీష్‌బాబు చేతిలో ఓడిపోయారు. కోనప్ప 2004లో కాంగ్రెస్, 2014లో బీఎస్పీ, 2018 బీఆర్ఎస్ తరఫున గెలుపొందారు.

రెండో సీటూ ఇవ్వండి..!

- బీఆర్ఎస్‌కు బీఎస్పీ ప్రతిపాదన
- నాగర్‌కర్నూల్‌కు ఓకే.. ఆదిలాబాద్‌పై ఆలోచిద్దామన్న కేసీఆర్!
- ఇరుపార్టీలు మరోసారి భేటీ అయ్యే చాన్స్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో పొత్తు, ఆయా స్థానాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకునేందుకు బుధవారం నందినగర్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఆయనతో బీఎస్పీ కేంద్ర సమన్వయకర్త, ఎంపీ రాంజీగౌతమ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమయావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై ఇరు పార్టీల నేతలు చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా.. బీఆర్ఎస్‌ను నాగర్‌కర్నూల్‌తోపాటు ఆదిలాబాద్ సీట్లను బీఎస్పీ కోరినట్లు సమాచారం. అయితే నాగర్‌కర్నూల్ స్థానం ఇచ్చేందుకు సుముఖత చూపిన కేసీఆర్.. ఆదిలాబాద్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. బీఎస్పీకి కేటాయించే స్థానాలపై పూర్తి స్పష్టతరాని కారణంగా.. ఇరు పార్టీలు మరోసారి భేటీ కానున్నాయని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అన్ని విషయాలపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కుటుంబం ఉసురుతీసిన 9 మందిపై కేసు

- నిందితుల్లో ఐదుగురు విలేకర్లు, హోంగార్డు
- ముగ్గురి అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు
- వేధింపులు భరించలేక ఈ నెల 3న

ముగ్గురు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎన్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), సనికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి?

నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు



ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్‌రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

అధినేత వద్దకు ఆరూరి

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గ మధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఉద్రికత్త మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్టు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి

"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.



కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్దన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్దన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పఠాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తామ"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీ భవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.



రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కషిష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు... వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పామైపోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)





అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరిపింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యరిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.

రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమిర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హవేరీ)కి చోటు దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరికొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా మిగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలింగే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.

రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రజక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని రజక సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ కోరారు. బుధవారం సిరిసిల్లలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాలకు కార్పొరేషన్‌లు, ఫెడరేషన్‌లు ఏర్పాటు చేయడం శుభపరిణామమని, అందులో రజక కులం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. మనిషి పుట్టుక నుంచి చనిపోయే వరకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న రజ కుల ఆత్మగౌరవాన్ని గుర్తించాలని, ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రజక కులానికి ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించినట్లు చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రజకులను విస్మరించడం బాధాకరమని, ఇప్పటికైనా రజకులకు ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు.

కార్మికులకు ఉపాధి కల్పించాలి

సిరిసిల్లరూరల్, మార్చి 13: సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కార్మికులకు ఉపాధిని కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గురువారం సిరిసిల్లలో కార్మికులతో 24 గంటల నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మరమగ్గాల కార్మికులు, వార్పిన్, వైపని కార్మికులతో పాటు ఆసాములు, గుమస్తాలు, జాపర్లు, అనుబంధ రంగాల కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.

కమీషన్ పెంచాలి

సిరిసిల్ల టౌన్, మార్చి 13 : పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా బీడీ పరిశ్రమలో పని చేస్తున్న టేకేదారులకు కమీషన్ పెంచాలని బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ప్రతినిధికి బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో బీడీ టేకేదారుల సంఘం సిరిసిల్ల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ1000 బీడీలకు రూ.30 కమీషన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, బీడీ టేకేదారుల సంఘం అధ్యక్షుడు శ్రీరాముల దశరథం, నాయకులు చిలుక నారాయణ, పాషాబాయ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడిగా నరేష్‌కుమార్

సిరిసిల్ల టౌన్, మార్చి 13 : కాంగ్రెస్ ఎస్సీ సెల్ సిరిసిల్ల పట్టణ ఉపాధ్యక్షుడిగా ఎడ్ల నరేష్‌ను నియమిస్తూ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం సిరిసిల్ల అంబేద్కర్ నగర్ పార్టీ కార్యాలయం వద్ద ఎడ్ల నరేష్‌కు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నక్క నర్సయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లపల్లి పర్శరాం, నాయకులు కొమ్ము త్యాగరాజు, తుంగ శివరాజ్, కిష్టయ్య, హనుమంతు, కిష్టస్వామి, నాగరాజు, దేవదాస్, శేఖర్, తిరుపతి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి రిఫ్రిజిరేటర్ అందజేత

తంగళ్లపల్లి, మార్చి 13: తంగళ్లపల్లి మండలం మండెపల్లి గ్రామంలో ప్రభుత్వ వృద్ధాశ్రమానికి ఎస్సై సుధాకర్ బుధవారం రిఫ్రిజిరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఇల్లంతకుంట, మార్చి 13: మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన నల్లగొండ కనుకయ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబానికి బుధవారం ఆర్థికసాయం అందించారు. పెద్దలింగాపూర్ నుంచి రామోజీపేట మధ్యలో రోడ్డు నిర్మాణ పనులు కొనసాగు తుండగా కనుకయ్య ప్రమాదవశాత్తు కల్వర్టు కింద పడి నాలుగు రోజుల క్రితం మృతిచెందాడు. మృతుడు నిరుపేద కావడంతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్‌గౌడ్ కాంట్రాక్ట్ సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కేఎస్ఆర్ సంస్థ రూ.లక్షా 50వేలు పంపగా జితేందర్ గౌడ్ అందజేశారు.

విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

వేములవాడ టౌన్, మార్చి 13: విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం అర్బన్ మండల అధ్యక్షుడు కాసర్ల అరుణ్ ఒక ప్రకటనలో కోరారు. కుల వృత్తిమీద ఆధారపడి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

చందుర్తి: విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకోవాలని విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇల్లందుల తిరుపతి ప్రభుత్వాన్ని కోరారు. చందుర్తిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

బోరు స్టార్టర్ ధ్వంసం

కోనరావుపేట, మార్చి 13 : కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎనగందుల పద్మ సంబంధించిన బోరు మోటారు స్టార్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయమై కోనరావుపేట ఎస్సై ఆంజనేయులుకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిర్భయంగా పరీక్షలు రాయాలి

కోనరావుపేట, మార్చి 13 : పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని హెచ్‌ఎం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మరిమడ్ల గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదికి పది జీపీఏ సాధించి మరిమడ్ల ప్రభుత్వ పాఠశాల పేరును నిలబెట్టాలని అన్నారు. ఇష్టపడి చదివినప్పుడు ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, పద్మజ, పద్మ, రవి, శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తమ్ముడిపై హత్యాయత్నం కేసులో అన్నకు జైలు శిక్ష

చందుర్తి, మార్చి 13: తమ్ముడిపై హత్యాయత్నంసంఘటనలో అన్నకు వేములవాడ సబ్ జడ్జి రవీందర్ జైలు శిక్ష విధించినట్లు చందుర్తి ఎస్సై శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. చందుర్తికి చెందిన బుర్ర నాంపెల్లి (78) తన తమ్ముడు బుర్ర రాజారాంపై కొమ్మ కత్తితో 2016 ఆగస్టు 23న హత్యకు యత్నించాడనే ఫిర్యాదుపై అప్పటి ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి అరెస్టు చేసి రిమాండ్ పంపించారు. అనంతరం వచ్చిన ఎస్సై శివకేశవులు నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును అదనపు పీపీ గడ్డం లక్ష్మణ్ బాధితుల తరఫున కేసు వాదించారు. చందుర్తి కోర్టు కానిస్టేబుళ్లు తిరుపతి, సీఎంఎస్ కానిస్టేబుల్ మధుసూదన్ సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టారు. బుర్ర నాంపెల్లికి ఏడాది జైలు శిక్షతోపాటు రూ.2000 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. బాధితులకు న్యాయం జరిగేలా చేసిన పోలీసు అధికారులను ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారని ఎస్సై తెలిపారు.

కార్పొరేషన్‌ల ఏర్పాటుపై కుల సంఘాల హర్షం



సిరిసిల్లలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



క్షీరాభిషేకం చేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్, మార్చి 13: రాష్ట్ర ప్రభుత్వం కుల సంఘాలకు సంబంధించి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ శ్రేణులతోపాటు ఆయా సంఘాల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణం గాంధీచౌక్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 16 కులాలకు చెందిన కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను పూర్తిగా విస్మరించిందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు పావల వడ్డీ రుణాలను ఇచ్చారన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ ఫలాలను అందిస్తోందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను అందిస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరును చేయడం కోసం కార్యక్రమాలను రూపొందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కులాల ప్రాతిపదికన 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు వంగ మల్లేశంగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, పట్టణ అధ్యక్షుడు నక్క నర్సయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ కామినేని రవీందర్, మాజీ కౌన్సిలర్, ఆడెపు చంద్రకళ, నాయకులు కామును నళినీకాంత్, తాటికొండ శ్రీనివాస్, గుజ్జె రమేష్, ఆడెపు ప్రభాకర్, కోడం శ్రీనివాస్, శ్రీశైలం, బొప్ప దేవయ్య, గుండ్లపెల్లి గౌతమ్, దొంత దేవదాస్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

సిరిసిల్ల పట్టణం విద్యానగర్ కొండా లక్ష్మణ్‌బాపూజీ చౌరస్తా వద్ద రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూర అంజిరెడ్డి మాట్లాడారు. నిరుపేద రెడ్డి సామాజిక వర్గం అభివృద్ధి కోసం రెడ్డి కార్పొరేషన్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కనిమెని చక్రధర్‌రెడ్డి, నేవూరి వెంకటరెడ్డి, మద్దూరి రామురెడ్డి, ఎడుముల భూపాల్‌రెడ్డి, ఎడుమల హన్మంత్‌రెడ్డి, కనిమెని శ్రీనివాస్‌రెడ్డి, ఎగుమామిడి కృష్ణారెడ్డి, రంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సంజీవరెడ్డి, రాజిరెడ్డి, కుంబాల మల్లారెడ్డి, విజయ్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో

సిరిసిల్ల పట్టణం గాంధీచౌక్ వద్ద మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మున్నూరు కాపు కార్పొరేషన్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు గడ్డం నర్సయ్య, కామినేని శంకరయ్య, బైరి ప్రభాకర్, లింగంపల్లి సత్యనారాయణ, కామినేని రవీందర్, భీమవరపు శ్రీనివాస్, బొప్ప దేవయ్య, మల్లేశం, కొడిమ్యాల వేణు, ఎరుకల ప్రకాష్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలోని నాయకులు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ హామీని నెరవేరుస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. సంఘాల అభ్యున్నతికి కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నాయకులు సంతోష్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, భగవంతరెడ్డి, నారాయణరెడ్డి, చంద్రారెడ్డి, రవి, సుధాకర్, దత్తాద్రిగౌడ్, రమేశ్, పర్శరాములు, ఎల్లయ్య, సమ్మద్, రాజేందర్, రాజేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూర అంజిరెడ్డి

చందుర్తి: చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిల శ్రీదర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. జడ్పీటీసీ నాగం కుమార్ నాయకులు భీమరాజు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు అన్నబోయిన సురేష్, దేవరాజు, మానుక సత్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ సంఘం నాయకులు అంబటి చంద్రమౌళి, లింబాద్రి, రాకేష్, ప్రవీణ్, భగత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి మండల గంగపుత్రులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ఫిషరీష్ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశవేని ధర్మేందర్, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ద్యావల రవి, సిరికొండ రవి, చిట్టపురం రాజారాం, ద్యావల గణేష్, మాజీ అధ్యక్షుడు ఎల్ల గంగాధర్, సభ్యులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించక పోవడంతోనే వస్త్ర పరిశ్రమ కుదేలు



శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చాడ వెంకటరెడ్డి

సిరిసిల్ల టౌన్, మార్చి 13: బతుకమ్మ చీరలు వచ్చాక కార్మికుల బతుకులు బజారున పడ్డాయని, బకాయిలు చెల్లించక పోవడంతోనే వస్త్ర పరిశ్రమ కుదేలైందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌కు చెందిన నేత కార్మికుడు తడక శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా బుధవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. దాదాపు 10 సంవత్సరాల క్రితం నేత కార్మికుల ఆత్మహత్యల పరంపరంతో ఉరిసిల్లగా మారిందన్నారు. కార్మికుల ఆత్మహత్యలు, ఆకలిచావులను ఆపడం కోసం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పవర్‌లూమ్స్‌కు 50 శాతం విద్యుత్ సబ్సిడీ ఇచ్చినట్లు చెప్పారు. ఆదే విధంగా నేత కార్మికులు ప్రభుత్వం 1:2 నిష్పత్తి పద్ధతిన త్రిఫ్టు పథకం ప్రవేశపెట్టిందన్నారు. ప్రస్తుతం త్రిఫ్టు పథకానికి సంబంధించి గత ప్రభుత్వం ఆర్‌డీలను కార్మికుల ఖాతాలో వేయ లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీని ఎత్తివేసేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. బతుకమ్మ చీరలు వచ్చాక కార్మికుల బతుకులు బజారున పడ్డాయన్నారు. గత ప్రభుత్వం దాదాపు రూ. 270 కోట్ల వరకు బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించలేదన్నారు. బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సీపీఐ తరపున లేఖ రాశామన్నారు. సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని, బతుకమ్మ చీరల బచాయిలతోపాటు బతుకమ్మ చీరలకు ఆర్డర్లను ఇవ్వాలని కోరారు. వస్త్ర పరిశ్రమను నమ్ముకున్న పవర్‌లూం కార్మికుడు తడక శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించక పోవడంతో వస్త్ర పరిశ్రమ నేడు కుదేలైందన్నారు. గత ప్రభుత్వంతో ఖజానా ఎంత ఖాళీ అయినా కొత్త ప్రభుత్వానికి చెల్లించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఇవ్వడం ఆగడం లేదు కాబట్టి బతుకమ్మ చీరల బకాయిలు, కార్మికుల యారన్ సబ్సిడీ విడదల చేయాలన్నారు. పవర్‌లూం పరిశ్రమ సక్రమంగా నడిచే విధంగా ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. తడక శ్రీనివాస్ కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని, శ్రీనివాస్ ఇద్దరు కూతుళ్ల ఉన్నత చదువులకు సహాయం అందించాలని కోరారు. తడక శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సీపీఐ తరపున రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం బీవైనగర్‌లో ఆగిన మరమగ్గాలను పరిశీలించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు, నాయకులు నల్ల చంద్రమౌళి, సోమ నాగరాజు, మీసం లక్ష్మణ్, సత్తయ్య బాలరాజు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎంపీటీసీ

కోనరావుపేట, మార్చి 13: కోనరావుపేట మండలం వెంకట్రావుపేట బీఆర్ఎస్ ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి, వెంకటరావుపేట గ్రామ అధ్యక్షుడు చెరుకు నరసింహ రెడ్డి, సుజాత, భీమిరెడ్డి బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. సెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాలుక సత్యం తదితరులు ఉన్నారు.

న్యాయం చేయండి

చందుర్తి, మార్చి 13 : తన భూమిని ఇతరుల పేరు మీద అక్రమంగా పట్టా చేశారని, తనకు న్యాయం చేయాలని ఓ వృద్ధుడు హైదరాబాద్‌లో ప్రగతి భవన్‌లో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేశాడు. చందుర్తి మండలం అనంతపల్లికి చెందిన రంగు సత్యనారాయణ అనే 85 ఏళ్ల వృద్ధుడి తండ్రి లక్ష్మీపతి పేరుపై అనంతపల్లిలో సర్వే నంబరు 169ఆలో ఎ2-27 గుంటల భూమి ఉంది. 2018 వరకు ఆన్‌లైన్‌లో లక్ష్మీపతి పేరుపై ఉందని, ఎవరికీ విక్రయించ లేదని తెలిపాడు. ఆ భూమిని లక్ష్మీరాజం అనే వ్యక్తికి ఎ 1-27 గుంటలు, దేవయ్యకు ఎ1-00ఎకరం తనకు తెలియకుండా అప్పటి తహసీల్దార్, వీఆర్వోలు అక్రమంగా పట్టా మార్పిడి చేశారని ఆరోపించారు. తాను స్థానికంగా లేకపోవడంతో అధికారులు భూ అక్రమార్కులతో కుమ్మక్కయ్యారని, తన తండ్రి లక్ష్మీపతి పేరున ఉన్న 2-27 గుంటల భూమిని వారిపై అక్రమంగా పట్టా మార్పిడి చేశారని పేర్కొన్నాడు. ఆ పట్టాను రద్దు చేయాలని, సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. తనకు భూమి వచ్చేట్లు చూడాలని కోరాడు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

వేములవాడ రూరల్, మార్చి 13: పశువులకు గాలికుంటువ్యాధి సోకకుండా టీకాలు వేస్తున్నట్లు పశువైద్యాధికారి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. జాతీయ పశురోగ నివారణ కార్యక్రమంలో భాగంగా ఫాజుల్‌నగర్‌లో బుధవారం పశువైద్య సిబ్బంది పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ జక్కుల కవితతిరుపతి ప్రారంభించారు. మండలంలోని పాడి రైతులు పశువులకు ముందుగా టీకాలను వేయించాలని పశువైద్యాధికారి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

రుద్రంగి, మార్చి 13: బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ముందస్తుగా రుద్రంగి మండలం మానాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. 500 మంది యువకులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ పిసరి చిన్న భూమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, మానాల సింగిల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలోని పుష్ప- దేవయ్య నిరుపేద దంపతుల కూతురు సౌందర్య వివాహానికి స్థానిక మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త నేవూరి వెంకట్‌రెడ్డి సమకూర్చిన పుస్తెమట్టెలను నాయకులు బుధవారం అందజేశారు.

కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం సీతారాం రెడ్డి ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను బుధవారం అందజేశారు

- మండలంలోని బావుసాయిపేటకు చెందిన పంబాల భూమయ్య బోరుబావి దించుతుండగా కరెంట్ షాక్‌తో మృతి చెందగా హిమ్మత్ హమాతీ యూనియన్ ఆధ్వర్యంలో నగదుతోపాటు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.


ఇందిరమ్మ ఇళ్లకు నిధులు మంజూరు చేయాలి

తంగళ్లపల్లి, మార్చి 13: మధ్యలో నిలిచిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు. బుధవారం తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీలో మధ్యలో నిర్మాణాలు నిలిచిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్సార్ హయాంలో సుమారు 1200 మంది పేదలకు ఇందిరమ్మపథకం కింద పట్టాలు మంజూరు చేసిందన్నారు. చాలా మంది పేదలు ఆర్థిక ఇబ్బందులతో ఇంటి నిర్మాణాలు మధ్యలో నిలిపివేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిధులు మంజూరు చేయక నిర్మాణాలు చేపట్టినవారు అప్పుల పాలయ్యారన్నారు. ఇందిరమ్మ పథకంలో పట్టాలు పొంది నిర్మాణాలు పూర్తి చేసుకున్నవారికి నిధులు మంజూరు చేయాలని, నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు, నాయకులు సోమ రాజశేఖర్, నీరజ, బండి బాలయ్య, గాజుల లక్ష్మి, సోమ వెంకటేశం, రాములు, ఆడిచర్ల సత్యవతి, గాజుల లక్ష్మి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

ముస్తాబాద్, మార్చి 13 : మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు జడ్పీటీసీ గుండం నర్సయ్య బుధవారం భూమిపూజ చేశారు. రాంరెడ్డిపల్లె గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ .5 లక్షలతో పాఠశాలలో వంట గదితోపాటు, ప్రహరీ నిర్మాణానికి, పోతుగల్ గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ. 3లక్షలతో జిమ్ , హైమాస్ట్ లైట్‌ల ఏర్పాటు, అలాగే తెర్లుమద్దిలోని ఎస్సీ కాలనీలో కమ్యునిటీ హాల్ ప్రహరీ ఏర్పాటుకు రూ.3 లక్షలతో భూమిపూజ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజు, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ అంజనేయరావు, కిషన్‌రావు పాల్గొన్నారు.

పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాలి



పెద్దూర్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులు


సిరిసిల్ల రూరల్/ఎల్లారెడ్డిపేట, మార్చి 13: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదవాలని, ఉత్తమ మార్కులు సాధించాలని ఎంపీపీ రేణుక అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేణుక మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం పాఠశాలకు రూ.20 వేల విలువైన సౌండ్ సిస్టంను వితరణ చేసిన పూర్వ విద్యార్థులు ప్రశాంత్‌రెడ్డి, నరేశ్‌రెడ్డిని అభినందించారు. హెచ్‌ఎం కుమారస్వామి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పదోతరగతి తొలిమెట్టని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఉత్తీర్ణులు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని రమాదేవి కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన కొంపెల్లి శ్రీకాంత్, తుమ్మ విజయ్ విద్యార్థులకు పరీక్షల ప్యాడ్‌లు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరీక్షలంటే భయం వీడాలన్నారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యా కమిటీ ఇన్‌చార్జి చైర్మన్ తమ్మెట జీవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, స్థానిక మహర్షి పాఠశాలతోపాటు పలు గ్రామా ల్లోని పాఠశాలల్లో బుధవారం పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు పలువురిని అలరించాయి.

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి, రేపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలల ఆవరణలో బుధవారం పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని పావని, సింగిరెడ్డి వీరారెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆశోక్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, వనరాజు, రజిత, సుజాత పాల్గొన్నారు.

మహిళ హత్య ఘటనలో ఇద్దరి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఎల్లారెడ్డిపేట, మార్చి 13: వీర్నపల్లి మండలం వన్‌పల్లిలో ఈ నెల 9న మహిళా శివరాత్రి మల్లవ్వ హత్యకు గురైన ఘటనలో వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం, తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీకి చెందిన ఇద్దరు నిందితులు మాదిగని రవీందర్, భూక్య మహేశ్‌ను అరెస్టు చేశారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలు వెల్లడించారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారానికి చెందిన మాదిగని రవీందర్‌కు శివరాత్రి మల్లవ్వ వరుసకు అత్త అవుతుంది. రవీందర్ సోదరుడైన దేవరాజుకు గతంలో పెళ్లి సంబంధం విషయంలో అమ్మాయిని ఇవ్వనీయకుండా ఆమె అడ్డుకుంది. మూర్ఛ వ్యాధి ఉందని పేర్కొనడంతో వివాహం కాక మానసికంగా కుంగిపోయిన దేవరాజు మృతి చెందాడు. దీంతో మల్లవ్వపై కక్ష పెంచుకున్న రవీందర్ ఆమెను హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. అందుకు సిరిసిల్లలోని లేబర్ అడ్డ వద్ద కూలీ పనులు చేసే అతడి స్నేహితుడు భూక్య మహేశ్‌కు విషయం చెప్పాడు. ఇద్దరు కలిసి హత్యకు పథకం రచించారు. మల్లవ్వ ఇంటి వద్ద ఒంటరిగా ఉందనే విషయం తెలుసుకున్నారు. కరీంనగర్‌లో ద్విచక్రవాహనాన్ని దొంగిలించి అక్కడ నుంచి కామారెడ్డికి చేరుకున్నారు. ఈ నెల 8న కొడవలి, కత్తి తీసుకుని బైక్‌పై వన్‌పల్లికి వచ్చారు. చీకటి పడగానే మల్లవ్వ ఇంటికి వెళ్లారు. ఈ సమయంలో ఎందుకు వచ్చారని ఆమె ప్రశ్నించడంతో పనిపై వచ్చామని తిరిగి వెళ్తున్న క్రమంలో చీకటి పడిందని పేర్కొన్నారు.దీంతో ఆమె ఇంట్లో నిద్రించాలని రవీందర్, మహేశ్‌కు సూచించింది. నిద్రలోకి జారుకున్న మల్లవ్వపై ఇద్దరు అత్యాచారం చేసి పథకం ప్రకారం భూక్య మహేశ్ ఆమె రెండు చేతులు గట్టిగా పట్టుకోగా కొడవలితో రవీందర్ గొంతు కోశాడు. ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని ఇంటిలోని బీరువాను ధ్వంసం చేసి అందులోని రూ.3100 నగదు, ఆమె కాళ్లకు ఉన్న వెండి పట్టగొలుసులు, సెల్‌ఫోను, రెండు ఏటీఎం కార్డులు తీసుకుని ఆధారాలు లభించకుండా ఉండేందుకు ఇల్లంతా కారం పొడి చల్లి పారిపోయారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట రూరల్ సీఐ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలోని పోలీసు బృందాలు రంగంలోకి దిగి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో విచారించగా మల్లవ్వను తామే చంపేశామని అంగీకరించారని పేర్కొన్నారు.

నిందితులు గతంలో జైలుకు వెళ్లి వచ్చారని ఎస్పీ అఖిల్‌మహాజన్ వివరించారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కొడవలి, కమ్మకత్తి, బైక్, నగదు, రెండు సెల్ ఫోన్లు, మృతురాలికి చెందిన రెండు ఏటీఎంలు, పట్టగొలుసులు స్వాధీనం చేసుకున్నట్లు, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ చెప్పారు.

కుల సంఘాల భవనాలకు ఎంపీ నిధులు



ప్రొసీడింగ్‌లు అందజేస్తున్న నాయకులు

గంభీరావుపేట, మార్చి 13 : గంభీరావుపేట మండలంలో పది కులాలకు సంబంధించి ఆయా సంఘాల భవనాల కోసం ఎంపీ బండి సంజయ్ నిధులు మంజూరు చేశారు. స్థానిక ముదిరాజ్ సంఘంఫంక్షన్ హాల్‌లో ఆయా కుల సంఘాలకు రూ.3 లక్షల చొప్పున 30 లక్షల విలువ చేసే ప్రొసీడింగ్‌లను బీజేపీ నేతలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్‌కు కుల సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గంట అశోక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణస్వామి, నాయకులు దేవేందర్‌యాదవ్, రమేష్, రాజిరెడ్డి, గణేష్‌రెడ్డి, ప్రమోద్, స్వామి తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రజక, గౌడ సంఘం భవన నిర్మాణాలకు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ రూ.6 లక్షల నిధులు మంజూరు చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి బుధవారం తెలిపారు. రజక సంఘానికి రూ.3 లక్షలు, గౌడ సంఘానికి రూ.3లక్షల కేటాయించారని పేర్కొన్నారు. మంజూరు పత్రాలను ఆ సంఘం ప్రతినిధులకు అందజేశామని తులిసానేజ నిధులు కేటాయించడంపై సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, కార్తీక్ గౌడ్, రాజు, చిన్న నర్సింలు, శరబందు, నర్సయ్య, నారాయణ గౌడ్, రమేశ్‌గౌడ్, బాలరాజుగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సత్యంరెడ్డి, లక్ష్మారెడ్డి, కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.